# మగధ రాజ్య విజృంభణ

1. అలెగ్జాండర్ భారతదేశంపై (క్రీ.పూ. 327–326) దండయాత్ర సమయంలో మగధను పాలిస్తున్న రాజ వంశం ఏది?

ఎ) మౌర్యులు బి) హర్యంక

సి) నంద డి) శిశునాగ

2. 'మగధ'ను పాలించిన ఏ వంశం శ్రీకృష్ణుడుకి సమకాలీనం?

ఎ) బృహద్రదులు బి) హర్యంకులు

సి) మౌర్యులు డి) నందులు

3. ఉత్తరప్రదేశ్‌లోని 'సరయు' నదీ తీరంలో వెలిసిన 'షోడశ మహాజనపద రాజ్యం'?

ఎ) మత్స్య బి) కోసల

సి) వజ్జి డి) వత్స

4. తండ్రిని చంపినందుకు 'ప్రాయశ్చిత్తం' కోరుతూ బుద్ధుడ్ని వేడుకున్న మగధ రాజు?

ఎ) అశోకుడు బి) బింబిసారుడు

సి) బిందుసారుడు డి) అజాతశత్రు

5. విదేశీ దాడులకు గురికాని రాజ్యం మగధ. విదేశీ దాడులు ఎక్కువగా జరిగిన రాజ్యం?

ఎ) అస్మక బి) గాంధార

సి) శూరసేన డి) కురు

6. 'శుక్తిమతి'ని రాజధానిగా చేసుకొని పరిపా లించిన రాజ్యం?

ఎ) అవంతి బి) వత్స

సి) చేది డి) అంగ

7. 8 ఆటవిక తెగలతో ఏర్పడిన గణరాజ్యం?

ఎ) మల్ల బి) మత్స్య

సి) మగధ డి) వజ్జి

8. '16 షోడశ మహాజనపదాలు' గురించి మొదటిసారిగా వివరాలు అందించిన బౌద్ధ గ్రంథం?

ఎ) దివ్యవదన బి) బుద్ధచరిత్రం

సి) అంగుట్టనికాయ డి) లలిత విస్తారం

9. 'పితృహంతకులు' అని ఏ రాజ్య వంశానికి పేరు?

ఎ) హర్యంక బి) బృహద్రద

సి) శిశునాగ డి) మౌర్య

SAKSHI

10. షోడశజన మహాపదాల రాజధాని విషయంలో సరికానిది ఏది?
ఎ) కోసల–శ్రావస్తి బి) అంగ–చంప
సి) వత్స–కౌశాంబి డి) కాంబోజ–గాంధార

11. కింది వాటిలో వాస్తవానికి సుదూరమైంది?
ఎ) హర్యంక వంశం–బింబిసారుడు
బి) నందవంశం–మహాపద్మనందుడు
సి) శిశునాగ వంశం–శిశునాగుడు
డి) మౌర్యవంశం–అశోకుడు

12. 'కాశీ' జనపదాన్ని కట్నంగా పొందిన రాజ వంశం?
ఎ) మౌర్య బి) హర్యంక
సి) నంద డి) శిశునాగ

13. 'అవంతి' జనపదాన్ని మగధ సామ్రాజ్యంలో విలీనం చేసినవాళ్లు?
ఎ) శిశునాగుడు బి) కాల అశోకుడు
సి) అజాతశత్రు డి) ధననందుడు

14. మగధ రాజ్యంలోని జీవకుడు ఏ వైద్యంలో ప్రసిద్ధుడు?
ఎ) శస్త్ర చికిత్స బి) క్యాన్సర్ నివారణ
సి) కామెర్ల వ్యాధి డి) హస్త ఆయుర్వేదం

15. కళింగ రాజ్యంపై దండయాత్ర చేసి జైన విగ్రహాలు పాటలీపుత్రానికి తరలించిన వాళ్లు?
ఎ) అశోకుడు బి) ధననందుడు
సి) అజాతశత్రు డి) మహాపద్మనందుడు

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | సి | 2 | ఎ | 3 | బి | 4 | డి | 5 | బి |
| 6 | సి | 7 | డి | 8 | సి | 9 | ఎ | 10 | డి |
| 11 | డి | 12 | బి | 13 | ఎ | 14 | సి | 15 | డి |